నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 26 ఆగస్టు 2023

పోటీకి.. పోటాపోటీ

- కాంగ్రెస్ పార్టీకి భారీగా దరఖాస్తులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసేందుకు పలువురు ఆశావహులు పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. శుక్రవారంతో గడువు ముగిసింది. అయితే నిజామాబాద్ అర్బన్ నుంచి మహేష్ కుమార్ గౌడ్, తాహెర్ బీన్ హందాన్, ధర్మపురి సంజయ్, రత్నాకర్, కేశ వేణు, భక్తవత్సలం ఢిల్లీ, రామర్తి గోపి, నజీబ్ ఆలీ దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. అదే విధంగా రూరల్ నియోజకవర్గం నుంచి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ అరికెల నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు. నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్.. ఎల్‌బీనగర్ నుంచి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

వంద సీట్లు గెలుస్తం : ఎమ్మెల్సీ కవిత

- ఎంపీ అరవింద్‌కు ఇవే ఆఖరి ఎన్నికలు : జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 100 సీట్లతో గెలుస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌లో ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్ అని అదే కాంగ్రెస్, బిజెపిలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలని సవాల్ విసిరారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ బైపాస్ నుంచి అంకాపూర్ వరకు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద ర్యాలీ శుక్రవారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో..



వర్షం కురవకపోవడంతో స్ప్రింకర్లు ఏర్పాటు చేసి మొక్కజొన్నకు నీటితడులు అందజేస్తున్న రైతులు

మొఖం చాటేసిన వర్షాలు

- 'ఆరుతడి' రైతుల ఆందోళన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

వరుణుడు మొఖం చాటేశాడు. ఆగస్టు మొదట్లో కుండపోతగా కురిసిన వర్షాలు.. తర్వాత పత్తా లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. వర్షాకాలం వచ్చినా.. ఎండకాలం లాగా ఎండకాస్తుందని, దీంతో తమ పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొందని ఆరుతడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఆవేదన చెందుతున్నారు.



నీరు లేక ఎండుముఖం పడుతున్న మొక్కజొన్న

పెద్దకొడప్‌గల్ మండలం కేవలం ఆరుతడి కిందనే 3000 ఎకరాలు సోయా, 1200 ఎకరాల్లో మొక్కజొన్న, 2500 ఎకరాల్లో పత్తి, 1000 ఎకరాల్లో పెసరి మినుము తదితర ఆరుతడి పంటలు సాగు చేస్తున్న మండల వ్యవసాయాధికారి తెలిపారు. అయితే దాదాపు 20 రోజులుగా చినుకు జాడ లేకపోవడంతో రైతులు రైతుల పరిస్థితి దీనంగా మారింది. దాదాపు 20 రోజుల నుండి వర్షాలు పడక పోవడంతో దిగులు పడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఆగస్ట్ నెల ఆఖరకు వచ్చినా వర్షాలు మొఖం చాటేయడంతో ఖరీఫ్ పంటలు పండే అవకాశం లేదని వాపోతున్నారు. జులై నెలలో కురిసిన వర్షాలకు వేసుకున్న ఆరుతడి పంటలు ఇప్పుడు వర్షాలు లేక ఎండి పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో చేసేది ఏమిలేక రైతులు వర్షాల కోసం ఆకాశం వైపు ఎప్పుడెప్పుడు కురుస్తాయని చూస్తున్నారు. కొందరు రైతులు అయితే పక్కనే ఉన్న పంట పొలంలో ఉన్న బోరు బావిల నుండి డ్రీప్ సహాయంతో పంటలను నీటి తడులు అందజేస్తున్నారు. ఎంతో కొంత పంట చేతికి వస్తాయని ఆశపడుతున్నారు.

మనువాదులను దేశం నుంచి తరిమేయాలి

- మతోన్మాద రాజకీయాలతో మైనార్టీలకు, దళితులపై, మహిళలపై దాడులు
- వచ్చే ఎన్నికల్లో ఓట్లతో తిప్పికొట్టాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు
- ముగిసిన ఉత్తర తెలంగాణ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి.. ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా పక్కకు పెట్టి దేశంలో మతోన్మాద రాజకీయాలు ప్రోత్సహిస్తూ దళితులపై, మహిళలపై దాడులను ప్రోత్సహిస్తున్నది. మణిపూర్ రాష్ట్రంలో జాతి అహంకార దాడులకు తెర లేపారు. కులపిచ్చులు దేశం అంతా విస్తరిస్తున్నాయి. మనువాధాన్ని అమలు చేస్తున్నారు. ఇలాంటి దేశ విచ్ఛిన్న కారులైన మనువాదులను దేశం నుంచి తరిమి వేయాలి. వచ్చే ఎన్నికల్లో ఆ లక్ష్యంతో 70 శాతంగా ఉన్న వ్యవసాయ కార్మికుల పని చేయాలని' తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపునిచ్చారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు (కామ్రేడ్ నామ్ శంకర్ నగర్‌లో) బస్వాగార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉత్తర తెలంగాణ క్లాసులు శుక్రవారం ముగిసినట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు తెలిపారు. ఈ క్లాసులకు ఉత్తర తెలంగాణ పది జిల్లాలకు గాను 8 జిల్లాల నుండి వంద మంది పైగా ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు. పెద్ది వెంకట్రాములు శాస్త్రీయ ఆలోచన, లంక రాఘవులు వివిధ రాజకీయ పార్టీలు వైఖరి - వ్యవసాయ కార్మికుల పైన ప్రభావం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు దేశంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులు- పరిష్కారాలు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ సంఘం నిర్మాణం - భవిష్యత్తు కర్తవ్యాలపై బోధించారని తెలిపారు. అలాగే ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు రమేష్ బాబు ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులను బోధించారని అన్నారు. ఈ క్లాసులకు దుర్గం నూతన్ కుమార్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.



మాట్లాడుతున్న ఆర్ వెంకట్రాములు

ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కకు పెట్టింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్రూమ్ ఇల్లుల పంపిణీ జరగటం లేదు. రేషన్ కార్డులు 2016లో అక్రమంగా తొలగించారు. ఆ స్థానంలో వారికి మళ్ళీ ఇవ్వడానికి, కొత్త వారికి ఇవ్వాలనే కనీసం ఆలోచన చేయడం లేదు. పేదవారికి, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్నారు. అది పక్కకు పెట్టి భూకబ్జాలు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములను వందల కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారు. ప్రజలకు మాత్రం పంచట్లేదు. నామమాత్రంగానే పంచినారు. ఇల్లు ఇళ్ల స్థలాలు ఉన్నవాళ్లకు ఇల్లు నిర్మించుకో వటానికి గృహలక్ష్మి పథకం 3 లక్షల రూపాయలు సరిపోదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం, ఐదు లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కలిపి 10 లక్షలు ఇవ్వాలని' డిమాండ్ చేశారు. 58జీవో ప్రకారం గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవారికి ఇండ్ల స్థలం ఇచ్చి పట్టాలి ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రుణం కూడా అందించాలని, వ్యవసాయ కూలీల సమస్య వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఆయా పార్టీలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాలక పార్టీలకు, విపక్ష పార్టీలకు హెచ్చరిక చేశారు.

అలాగే పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పైన అవిశ్రాంత పోరాటం చేసి ఉపాధి హామీ పథకాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. పట్టణాలకు పక్కన ఉన్న గ్రామాలను పట్టణాలలో చేర్పించడం వల్ల వారికి పని లేకుండా పోయిందని, కాబట్టి పట్టణ ఉపాధి పథకం కూడా అమలు చేయాలని, కూలీబంధు పథకాన్ని అమలు చేయాలని, లేనిచో పేద ప్రజలందరూ ఏకమై ఎన్నికల్లో ఓడించేందుకు వెనకాడరని హెచ్చరించారు. ఈ క్లాసులలో సీనియర్ నాయకులు జగిత్యాల కార్యదర్శి భూతం సారంగపాణి, మంచిర్యాల అశోక్, కరీంనగర్ రాజు, శ్రీనివాస్, డాకూర్ తిరుపతి, శారద, బాబు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల బీఎల్‌ఓ డ్యూటీ రద్దు చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల వినతి



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-పిట్లం

అంగన్‌వాడీ టీచర్‌లకు బిఎల్‌ఓ డ్యూటీ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు జే . రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసిల్దార్ రామ్మోహన్ రావుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు ప్రవేశపెట్టిన అనేక యాప్ లలో ఆన్ లైన్ రిపోర్టులే కాకుండా , రికార్డ్స్ బుక్స్ లతోపాటు గర్భిణీలకు , బాలింతలకు ఆరోగ్యలక్ష్మి , చిన్నారులకు ఆటపాటలు , క్రమశిక్షణతో కూడిన ప్రీ స్కూల్ విద్య నందిస్తు సతమతమవుతున్న టీచర్లకు క్షణము తీరికలేని వారికి బి ఎల్ వో డ్యూటీ కట్టబెట్టడం దారుణమన్నారు. అందుకు గాను అంగన్వాడీ టీచర్లకు బిఎల్‌ఓ డ్యూటీ నుంచి మినహాయింపు నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యదర్శి రాధా , సుజాత , అనురాధ , రాజమణి , అపర్ణ , జగదీశ్వరి, సావిత్రి , సవిత తదితరులు పాల్గొన్నారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పట్ల పాలకులు నిర్లక్ష్యం వీడాలి

- తెరిపిస్తామని ఎమ్మెల్సీ కవిత, ఎంపీ అరవింద్ మోసం చేశారు
- కార్మికుల రిలే దీక్షలకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-బోధన్ టౌన్

నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 20 రోజులకు పైగా వారు చేపట్టిన దీక్షలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు మద్దతు తెలిపారు. శుక్రవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పాలకులు నిజాం షుగర్ ఫ్యాక్టరీ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించి పరిశ్రమను ప్రైవేటీకరించి నష్టం చేశారని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 100 రోజుల్లో పరిశ్రమను ప్రభుత్వ పరం చేసుకొని పూర్వ వైభవం తీసుకొస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, స్థానిక ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ అనేక సందర్భాల్లో వాగ్దానాలు ఇచ్చి ఎస్ఎస్ఎఫ్ కార్మికులను రైతులను నమ్మించి ఓట్లు వేసుకొని మోసం చేశారని అన్నారు.



రిలేదీక్షలకు మద్దతు తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు

రెండుసార్లు అధికారంలోకి వచ్చినా.. నడుస్తున్న పరిశ్రమను మూసేశారు తప్ప దాన్ని తిరిగి తెరిపించడానికి కానీ గత తొమ్మిది సంవత్సరా లుగా కార్మికులకు వేతనాలు ఇవ్వటం కానీ చేయకుండా కార్మిక కుటుంబాలు రోడ్డున పడి ఆకలి చావును గురి చేశారని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలోనైనా పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులతో నడిపించారని కానీ నేడు దాన్ని కూడా మూసేసి బోధన్ పట్టణ వైభవాన్ని లేకుండా చేశారని విమర్శించారు. అదేవిధంగా బిజెపికి చెందిన ఎంపీ ధర్మపురి అరవింద్ మెట్‌పల్లి నుండి బోధన్ వరకు పాదయాత్ర చేసి నిజాం షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం తెరిపించకపోతే కేంద్రం నిధుల తీసుకువచ్చి తాను దాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చి కార్మికుల సమక్షంలో ప్రమాణం చేసి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆయన కూడా తాను ఇచ్చిన హామీని మర్చిపోయారని అన్నారు.

ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిజామాబాద్ జిల్లా ప్రజలను బోధన్ ప్రాంత కార్మికులను మోసం చేశారని ప్రభుత్వం ఇప్పటికైనా తాను ఇచ్చిన హామీని అమలు జరపాలని లేనియెడల ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప ,ఏరియా కమిటీ కార్యదర్శి వై.గంగాధర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జై.శంకర్ గౌడ్ కార్మిక సంఘం నాయకులు, బాలకృష్ణ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేపట్టిన స్పీకర్ పోచారం

నవతెలంగాణ-కోటగిరి



పూజలు చేస్తున్న స్పీకర్

బాన్సు వాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తన బలం, బలగం బాన్సువాడ నియోజకవర్గ ప్రజలని, వారి ఆశీర్వాదంతోనే తాను నిర్భయంగా తిరగ గలుగుతున్నానని చెప్పారు. కోటగిరి మండల కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి రాత్రి వరకు సుమారు 30 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థా పనలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప, సాయిబాబా ఆలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ముదిరాజ్ , రజక, మున్నూరు కాపు సంఘ, తదితర అభివృద్ధి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి సహా యంతో 11 వేలు రెండు పడకగదుల నిర్మాణం చేపట్టామని , అన్ని రంగాలలో బాన్సువాడని అభివృద్ధి చేశామన్నారు. ఏడు కోట్ల రూపాయలతో మైనార్టీ కళాశాలను శనివారం హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మరోసారి ఎమ్మెల్యేగా బరిలో నిలిచేందుకు అవకాశం ఇచ్చారని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన ప్రజలే తనకు రక్ష అని, తన జీవితం ప్రజలకు అంకితమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత శ్రీనివాసరావు, జెడ్పిటిసి శంకర్ పటేల్, గ్రామ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, అధ్యక్షులు కూచి సిద్ధు, ఆర్డీవో రాజా గౌడ్, ఏఎంసీ అబ్దుల్ వహీద్, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జోరుగా మొరం తవ్వకాలు

- యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమదందా
- కన్నెత్తి చూడని రెవెన్యూ, అటవీశాఖ అధికారులు
- అదృశ్యమవుతున్న ప్రకృతి వనరులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్‌గల్ మండలలోని అంజని గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న అటవీ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నా ఇటు రెవెన్యూశాఖ అటు అటవీశాఖ అధికారులు కన్నెతి చూడట్లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మొరం అక్రమ దందా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా విరాజిల్లుతోందని, దీంతో పచ్చనదంతో కళకళలాడాల్సిన గుట్టలు కనుమరుగవు తున్నాయి. అనుమతులు లేకుండానే యథేచ్ఛగా మొరం తవ్వకాలు చేపడుతూ అటవీ సంపదను కొల్లగొడుతు అక్రమంగా మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులే ఇక్కడి వైపు చూడక పోవడంతో అలుసుగా తీసుకున్న కొంతమంది అక్రమదందాకు తెరలేపుతు బుల్డోజర్‌లతో, పెద్ద పెద్ద యంత్రాలతో గుట్టను కుల్లగొడుతూ టిప్పర్లు, ట్రాక్టర్‌లతో మొరంతరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.



మొరం తవ్వకాలు చేపట్టి టిప్పర్‌లో తరలింపు

ప్రభుత్వ భూముల నుంచి కానీ అటవీ ప్రాంతాల నుంచి కానీ, చెరువుల నుంచి మొరం తవ్వకాలు చేయాలంటే తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. కానీ ఇక్కడ అవేమి లేవు. మొరం తవ్వుతూ గుట్టల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. మొరం తవ్వకాలతో అడవుల కళ తప్పడంతో పాటు పెద్దఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. అయితే ఈ తతంగం కొంత మంది ప్రజా ప్రతినిధులు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ మొరం తవ్వకాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



మొరం తరలిస్తూ.. గుట్టను కుల్లగొడుతున్న దృశ్యం

అక్రమాలను అడ్డుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సిన స్థానిక అధికారులు తమ ప్రాంతంలో అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా మొరం తవ్వకాలు జరుపుతున్నా తమకేమి పట్టనట్లుగా వ్యవహారిం చడం పలు అనుమానాలకు తావిస్తోంది. సమా చారం ఇచ్చినప్పటికీ స్పందించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మొరం అక్రమ రవాణాను నిలిపివేయించాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా అడవుల్లోకి మేకలను మేపడానికి వెళ్లిన్నపుడు కొమ్మ కొడితేనే నానా హంగామా చేసే అటవీశాఖ ఏకంగా గుట్టలను వారం రోజులుగా కుల్లగొడుతూ మొరం అక్రమంగా రవాణా చేస్తున్నా చూసీచూడనట్టుగా వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొరం అక్రమ రవాణాను అరికట్టి ప్రకృతిని కాపాడాలని కోరుతున్నారు.

నేడు, రేపు పోలింగ్ బూత్‌ల పరిధిలో శిబిరాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం కల్పిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో ఈ నెల 26, 27 తేదీలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బీ.ఎల్.ఓలతో పాటు ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంటారని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, ఇతర మార్పులు, చేర్పులకు సంబంధించిన నిర్ణీత నమూనా దరఖాస్తుఫారాలు వారి వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. వాటిని పూరించి బీ.ఎల్.ఓలకు అందజేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఇటీవల విడుదల చేసిన ఓటరు డ్రాఫ్ట్ రోల్ కు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్టోబర్ 04న తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

మలేషియాలో చిక్కుకున్న కామారెడ్డి వాసులకు బీబీపాటిల్ భరోసా

నవతెలంగాణ-లింగంపేట్

మలేషియాలో వేధింపులకు గురైన కామారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కార్మికులకు జహీరాబాద్ ఎంపీ బిబి పటేల్ భరోసా కల్పించారు. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లాకి చెందిన 21 మంది మలేషియాలో కూలీ పని చేయడం కోసం వెళ్ళారు. కామారెడ్డిలో ఎవరికి వారు తెలిసిన ఏజెంట్ ద్వారా సుమారు లక్షన్నర రూపాయలు పెట్టి కంపెనీ వీసాపై వెళ్లారు. కానీ అక్కడికి వెళ్లి చూస్తే కంపెనీల ఏదు.. ఏమీ లేదు. అక్కడ ఉన్నా ఏజెంట్‌లు పాండ ియన్, రామలింగం వారిని కాంట్రాక్ట్ పనికి అమ్మేశారని బాధితులు వాపోయారు. తిరిగి పంపాలని కోరినా పట్టించు కోలేదు. 'కంపెనీ లేదు కానీ మీకు వేరే కంపెనీలో పనికి పెడతాము. మీకు నెలనెలా జీతం వస్తుంది పని చేస్కోండి అని చెప్పా రు. కానీ వారు తీరా చూసేసారికి ఒక కాంట్రాక్టర్ కి మమ్మల్ని అమ్మేసారు. మేము కాంట్రాక్టర్ వద్ద 2 నెలల నుంచి పని చేస్తున్నాం కానీ జీతం ఇవ్వట్లేదు. ఉండేందుకు సరైన గది కూడా లేదు. సమయానికి తిండి లేదు. పడుకోవాడానికి దుప్పట్లు లేవు మాకు మేము మాతో పాటు తెచ్చుకున్న టవల్స్‌ను కప్పుకుంటున్నాము. ఈ విషయం మమ్మల్ని పంపిన ఏజెంట్‌లకు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. మమ్మల్ని మా స్వగ్రామానికి పంపండి' అంటూ ఎంపీ బీబీపాటిల్‌ను ఫోన్‌లో సంప్రదించారు. విషయం తెలియజేయగానే ఎంపీ బిబి పాటిల్ వెంటనే స్పందిస్తూ విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మలేషియాలో ఉన్న భారత రాయ బార కార్యాలయం అధికారులతో మాట్లాడారు. త్వరలోనే ఇండియాకు రప్పిస్తామని ధైర్యంగా ఉండాలని ఎంపీ బాధితులకు సూచించారు.



మలేషియాలో చిక్కుకున్న కామారెడ్డి జిల్లా వాసులు

రెండు ఇసుక వాహనాల పట్టివేత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పెద్దవాగు, మొండి వాగు తీర ప్రాంతాల నుండి అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను మైనింగ్ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. పెద్ద వాగు, మొండి వాగు తీర ప్రాంతాల నుండి రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి రెండు వాహనాలను పట్టుకున్నట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. పట్టుకున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి సమయంలో తరలిస్తున్న రెండు వాహనాలకు ఎలాంటి అనుమతులు లేకుండా, వాహన ధ్రువీకరణ పత్రాలు కూడా లేకుండానే అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని మైనింగ్ అధికారులు తెలిపారు. వాహన యజమానులపై మైనింగ్ యాక్ట్ ప్రకారం చర్య తీసుకోనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి గ్రామసభలు నిర్వహించాలి

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 26, 27 తేదీల్లో మండలంలో గ్రామసభలు నిర్వహించుకోవలని మండల అభివృద్ధి అధికారి దామోదర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 26న నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల, కొత్తపల్లి, 27న ముప్కాల్, నల్లూరు, వేంపల్లి గ్రామాలలో గ్రామసభలు చేపట్టాలని సూచించారు. అదే రోజున ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆడిట్ నిర్వహిస్తామని తెలిపారు. శనివారం ముప్కాల్ పంప్ హౌస్ వద్ద 'మాస్ ప్లాంటేషన్' కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు..

నీటిపారుదల అధికారులు వారంలో ఒక్కరోజైనా రారా

- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు
- పోడు భూముల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నీటిపారుదల శాఖ అధికారులు మండల పరిషత్ కార్యాలయానికి వారంలో ఒక్కరోజైనా రారా.. చెరువులు, కుంటల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులు ఉన్నాయని సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ దృష్టికి తీసుకుని వచ్చారు. శుక్రవారం ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా అమలు చేసిన చేయవలసిన వాటిని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. కొన్ని గ్రామాల్లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉన్నాయని ఇదే కాకుండా నేటికీ కొన్నిచోట్ల ఇనుప స్తంభాలు ఉన్నాయని, వాటిని తొలగించడానికి విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే భర్తీ చేయాలని కోరారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య కనుగుణంగా అధ్యాపకులు ఉన్నారని, కొన్నిచోట్ల గ్రామ అభివృద్ధి కమిటీ వారు విద్యా వ్యాలీంటర్ల ద్వారా విద్య అందజేస్తున్నారని తెలిపారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు ఎంపిటిసిలు కోరారు. అంతకు ముందు మండలంలోని వివిధ తాండలకు చెందిన 18 మంది గిరిజనులకు పోడుపట్టల పంపిణీ చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ భూసని అంజయ్య, తాహసిల్దార్ వెంకట్రావు ఎంపీడీవో రాములు నాయక్, ఆయా శాఖల అధికారులు డిప్ చంద్, శివా, ప్రవీణ్ కుమార్, సాయిలు ,మూర్తి ,పంచాయతీరాజ్ శాఖ ఏఈ కిషన్, ఎటిఎం సువర్ణ,మండల రెవెన్యూ అధికారి మోహమ్మద్ వాహిద్,కో- ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, వైద్యాధికారి సంతోష్ కుమార్,ఎపిఓ పోశెట్టి, జూనియర్ అసిస్టెంట్ విమలా బాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బదావత్

నల్లగుట్ట తండాలో ఎఫ్ఎండి వ్యాక్సిన్

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీలో పశువులకు ఎఫ్ఎండి వ్యాక్సిన్ వేసినట్లు మండల పశు వైద్యాధికారి శిరీష తెలిపారు. నల్లగుట్ట గ్రామపంచాయతీ లోని పశు వులన్నిటికీ ఎఫ్ఎండి వ్యాక్సిన్ వేసి నివారణ మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్, పశు వైద్య సిబ్బంది, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో సమస్యలు ఉన్నాయనడం సరికాదు

నవతెలంగాణ - వేల్పూర్

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం పర్యటించిన బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి ఇందిరమ్మ కాలనీలలో సమస్యలు ఉన్నాయని మాట్లాడడం సరైనది కాదనివైస్ ఎంపీపీ సురేష్ సర్పంచ్ మహేష్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో ఏ సమస్య కూడా లేదని అన్నారు. సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

సమన్వయ కమిటీ సభ్యుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు పెరుమండ్ల రాజా గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చౌట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యాలయం వద్ద రాజా గౌడ్ తో కేక్ కట్ చేయించి, కేక్ తినిపించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లుక్క గంగాధర్, హైమద్ హుస్సేన్, సర్పంచ్ మారు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు ఏశాల నరసయ్య, సింగల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొమ్ముల రాజేందర్, తదితరులు రాజా గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్, నాయకులు బట్టు అశోక్, గోపిడి లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలను బీఆర్ఎస్ విస్మరించింది

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కవులు కళాకారులతోపాటు సామాన్య ప్రజలను ప్రస్తుత భారత రాష్ట్ర సమితి విస్మరించిందని జ్ఞాన రత్న అవార్డు గ్రహీత పండిత్ కిషన్ రావు దేశ్ పాండే అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మాండలిక పాటల రూపంలో ప్రజలను ఉద్యమ వైపు ఆకర్షించే విధంగా కవులు కళాకారు లు ప్రత్యేక చొరవ చూపెట్టారని ఆయన గుర్తు చేశారు అలాంటి కవులు కళాకారులతోపాటు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపు దక్కలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కవులు, కళాకారులను సరైన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు.

ప్రతిపక్షాల బుట్టాచోర్ మాటలను నమ్మొద్దు

- సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్
- 4,016 పింఛన్‌పత్రాల పంపిణీ
- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతిపక్షాల బుట్టాచోర్ మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, ఏళ్లపాటు పాలించిన సమయంలో ప్రజల అవసరాలను తీర్చనివారు ఇప్పుడు తీరుస్తామని గ్రామాల్లో తిరుగుతున్నారని, సంక్షేమం అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందనిఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ దివ్యాంగులకు బీడీ టేకేదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సంధ్బంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఇప్పటికే దివ్యాంగులకు పెన్షన్ అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. తాజా పెంపుతో దివ్యాంగుల పెన్షన్ మొత్తం రూ. 4,116 చేరుకుందని అన్నారు. ప్రతి నెల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 62,523 మందికి, 13 కోట్ల 44 లక్షల 38,368 రూపాయలు ప్రతినెల పెన్షన్ రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రాబోయే రోజుల్లో కెసిఆర్ కు అండగా నిలవాలని, కెసిఆర్‌ని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకొని దేశంలోని టిఆర్ఎస్ పార్టీని విస్తరింప చేయాలని సూచించారు. వేరే రాష్ట్రాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తుందని, ఇప్పటికే మహారాష్ట్ర నుండి చాలామంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతామని ఫోన్లు చేస్తూ న్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జడ్పిటిసి దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిలు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అమీర్ ఖాన్, సర్పంచులు గోపూ నడిపన్న,నీరడి పద్మారావు, మోహమ్మద్ యూసఫ్, జగదీష్, సీనియర్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఎంపీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా దేవి రోడ్‌లోని మాతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 300 మందికి పండ్ల పంపిణీ చేశారు. నగరంలోని నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ నేనున్నానంటూ ఎడిఎఫ్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతానకార్ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుట్టా వీరేందర్, మాస్టర్ శంకర్, పంచరెడ్డి శ్రీధర్, ఇల్లెందుల ప్రభాకర్, గోపిడి వినోద్ రెడ్డి, గౌడపు భరత్ భూషణ్, మట్టం పవన్, హరీష్ రెడ్డి, పవన్ ముందడ గట్ల గంగాధర్, సంజయ్ పురోహిత్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌పై చర్యలు



వెంచర్‌లో హద్దులు తొలగిస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బాల్కొండ

అక్రమ నాన్ లేఅవుట్ వెంచర్‌పై బాల్కొండ గ్రామపంచాయతీ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. బాల్కొండ పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. బాల్కొండ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 1311/ఆ స్థలంలో కొందరు వ్యక్తులు నాన్ లేఅవుట్ వెంచర్ వేశారన్నారు. ఈ వెంచర్‌కు అనుమతి లేనందున ప్లాట్ల హద్దులను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ నాన్ లే అవుట్ వెంచర్ లో ఎవరు కూడా ప్లాట్లు కొనవద్దని సూచించారు. గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాజిరెడ్డిని కలిసిన పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు



బాజిరెడ్డితో పీఆర్‌టీయూ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి ఉపాధ్యాయుల సమస్యలు, మధ్యంతర భృతి, ఇహెచ్ఎస్ పెంచేలా చొరవ చూపాలని కోరారు. బాజిరెడ్డి గోవర్ధన్ వాటిని పరిష్కరించేలా కృషి చేస్తానని హామీనిచ్చారని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ 7.50 లక్షలు మంజూరు

నవతెలంగాణ-మోపాల్

మండలంలో ముదక్ పల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి 7.50 లక్షలు ప్రొసిడింగ్ ఆర్డర్స్ పత్రాలను పంపిణీ చేశారు.ఎస్సీ కమ్యూనిటీ సోదరులు తమ సొంత స్థలంలో భవన నిర్మాణం చేసుకుంటామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి కోరారు.ఈ మేరకు ఆయన నిధులనుండి కేటాయిస్తూ ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను సంబంధిత ఎస్సీ కమ్యూనిటీ కుల సంఘ సభ్యులకు శుక్రవారం పంపిణీ చేశారు.

ప్రేమ్‌లాల్‌కు సర్వేపల్లి రాధకృష్ణన్ పురస్కారం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాకు చెందిన కవి, ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్‌కు సర్వేపల్లి రాధకృష్ణన్ పురస్కారం లభించింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆయన చేస్తున్న కృషికి ఈ పురస్కారం లభించిందని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ నిర్వాహకుడు డాక్టర్ గడగళ్ళ విజయకుమార్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్లో లోని తెలుగు విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 11న పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుల ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎడ్యుకేషనల్ సెల్ మండల చైర్మన్‌గా కొప్పు రాజేందర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్‌గా కొప్పు రాజేందర్ నియామకమయ్యారు. ఎస్‌జెడబ్ల్యూ హెచ్‌ఆర్‌సి నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు కొప్పు రాజేందర్‌కి మండల్ ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్‌గా ఎస్‌జెడబ్ల్యూ హెచ్ ఆర్ సి సౌత్ ఇండియా వర్కింగ్ చైర్మన్ డాక్టర్ గంప హనుమ గౌడ్ , తెలంగాణ స్టేట్ డైరెక్టర్ మాలెపు నారాయణ . ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి నిజామాబాద్ కాన్స్టెన్సీ రూరల్ వర్కింగ్ చైర్మన్ బి దత్తాద్రి గౌడ్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి నిజాంబాద్ డిస్టిక్ కమిటీ సభ్యులు ప్రసాద్ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు నియామక పత్రాన్ని అందజేశారు.



నియామక పత్రం అందుకుంటున్న కొప్పు రాజేందర్

తహసిల్దార్ సన్మానించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వేల్పూర్

నూతన తహసిల్దార్‌గా వచ్చిన యం. నాగార్జునని శుక్రవారం మండల కేంద్రం ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమం లో ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎరుకల సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన కురు (ఎరుకల) సంఘం సభ్యులు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారిలో దాసరి సాయిలు, దాసరి రమేష్, గంగాధర్, ఎర్రన్న, నడ్పి గంగాధర్, లక్ష్మణ్, చిన్న సాయిలు, సాయి కుమార్, గంగా ప్రిధ్విరాజ్, హన్మా బన్ని, పెద్ద గంగాధర్, చిన్న గంగాధర్, రవి, ప్రవీణ్, గణేష్, సాయిలు ఉన్నారు. నాయకుడిగా ముత్యాల సునీల్ కుమార్ నియోజకవర్గానికి అవసరమని, కాంగ్రెస్ పార్టీ గెలుపు పేదప్రజలకు అవసరమని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయాలని ముత్యాల సునీల్ కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కాంగ్రెస్ చేరిన వారికి కండువాలు వేసిన సునీల్‌కుమార్

నిధుల మంజూరు పత్రం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ముదిరాజ్ కుల సంఘ భవనం నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ తన పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుండి రూ.4 లక్షల 95వేల నిధులు మంజూరు చేశారు. శుక్రవారం మండలంలోని చౌట్ పల్లిలో తన స్వగృహంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు సంఘ భవన నిర్మాణ నిధుల మంజూరు పత్రాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ.... సంఘ భవనానికి అడిగిన వెంటనే నిధులు ఇచ్చి సహకరించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, నిధుల మంజూరుకి కృషి చేసిన డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో సుంకరి రాజేశ్వర్, కలాలి రాజేష్, కొత్వాల్ గంగాధర్, కొత్తపల్లి అరుణ్, సార్ గల రమేష్, ఆకుల గణేష్, కలాలి బాజన్న, చింతకుంట నర్సయ్య, లోలం గణేష్, ముదిరాజ్ కుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బంజారా భవన్‌కు రూ.20 లక్షలు నిధులు మంజూరు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండల బంజారా భవనానికి 20 లక్షల ప్రొసెడింగ్ పత్రాలను మండల బంజారా కమ్యూనిటీ సభ్యులకు శుక్రవారం రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని కులాలు వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, పార్టీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, మండల బంజారా సంఘం అధ్యక్షులు బాల్ రాం నాయక్, రాంపూర్ సహకార సొసైటీ చైర్మన్ తరచంద్ నాయక్, దాసరి లక్ష్మీ నర్సయ్య, సర్పంచులు సంతోష్ నాయక్, సర్దార్ నాయక్, అంబర్ సింగ్,విఠల్ రావు,తరసింగ్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

- పింఛన్ పెంచడంతో దివ్యాంగుల హర్షం



పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. దివ్యాంగుల పింఛన్ 3వేల నుండి 4 వేలకు పెంచడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర రోడ్లు భవనాలు గృహనిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు డాకా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.... గతంలో ఏ ప్రభుత్వం కూడా దివ్యాంగుల పట్ల దృష్టి సారించి సమస్యలు పరిష్కరించలేదన్నారు. దివ్యాంగులకు ఆర్థికంగా తోడ్పాటును అందించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పెంచిన రూ.4 వేల పింఛను అందించడం సంతోషంగా ఉందన్నారు. పింఛను పెంచి ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించే భరోసాను కల్పించారన్నారు. కేసీఆర్‌కి రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

అదనపు గది, డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామంలోని హై స్కూల్‌లో రూ.70 లక్షలతో నూతన స్కూల్ రూమ్, డైనింగ్ హాల్స్ నిర్మాణం కోసం ఎంపీపీ కుంచాల విమల రాజు శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, సర్పంచ్ అక్కపత్రి సురేష్, ఎంపీటీసీ సంకేపల్లి పద్మ ఉప సర్పంచ్ ఇర్ల భూమేశ్వర్, సొసైటీ చైర్మన్ , రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు కాటిపల్లి రాజమల్లు, వీడిసి అధ్యక్షులు అరటి జీవన్, ఉపాధ్యక్షులు ముక్కపల్లి శివన్న, క్యాషియర్ అంగూర్ జానకిరామ్, సెక్రెటరీ దొంగమంటి గంగాధర్, ఏఈ, ఎక్స్ ఎంపీపీ మైదం రాజన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం నగర అధ్యక్షునిగా సల్మెడ విష్ణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం నగర అధ్యక్షునిగా విష్ణు ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ శుక్రవారం నియమించారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యువతకు మార్గదర్శకులుగ నూతన అధ్యక్షులు నిలబడాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలబడాలని సంఘం నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, శ్రీలత, విజయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

- మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీకి సరిపోను ఇంకా కావల్సినంత స్థలం ఉందని, అందులో నుండి 50 లేదా 100 ఎకరాలు ప్రభుత్వం తీసుకుంటూ ప్రభుత్వ పక్షాన అన్ని కోర్సులతో కూడిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజిని నెలకొల్పి మంజూరు చేయాలని డిచ్ పల్లి మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు కంచెట్టి గంగాధర్ పేర్కొన్నారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ప్రజా ప్రతినిధులకు ఒక లేఖను శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లో అన్ని కోర్సులతో కూడిన ఇంజనీరింగ్ కాలేజిని మంజూరు చేయాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాదయాత్ర

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వచ్చే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి కావాలని కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ సీఎం కేసీఆర్ మీద భారీ మెజారిటీతో గెలవాలని ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ నాగిరెడ్డిపేట మండలం మాటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం నుంచి బడాపహాడ్ (పెద్దా గుట్ట) వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి, నీల రవి, ఆఫీజ్, నర్సింహులు ఎల్లారెడ్డిలో స్వాగతం పలికారు.

అనాథ మహిళకు రెడ్ క్రాస్ చేయూత



నవతెలంగాణ-పిట్లం

మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన బలిజే కమలవ్వ అనాథకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేయూతనందించినట్లు బాన్సువాడ డివిజన్ రెడ్‌క్రాస్ అధ్యక్షులు వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్త సంబంధీకులు, నా అన్నవాళ్లు ఎవ్వరు లేక రెండు కళ్ళ చూపు లేనప్పటికీ ఒంటరిగా కాలమెల్లదీస్తున్న బలిజే కమలవ్వ గ్రామంలోని హనుమాన్ మందిరం ధర్మశాలలో కొన్నేండ్లుగా జీవనం గడుపుతోంది. ఆమెకు రెడ్‌క్రాస్ సొసైటీ స్పందించి దుప్పటి, టార్పాలిన్ కవర్, 500ల నగదును అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మండలాధ్యక్షులు బుగుడాల నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

- బోధన్ మున్సిపల్ కార్మికుల ర్యాలీ, ధర్నా

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు రావలసిన పీఆర్సీ, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ భవన్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు బి.మల్లేష్, సీఐటీయూ జిల్లా నాయకులు జే.శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో, సార్వత్రిక ఎన్నికలలో కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 2021లో పీఆర్సీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగులందరికీ వేతనాలను పెంచి, దాన్ని అమలు చేస్తుందని బోధన్ మున్సిపాలిటీలో మాత్రం 2022 నుంచి పీఆర్సీ ప్రకారం వేతనాలను చెల్లిస్తున్నప్పటికీ 2021లో ఏడు నెలల పీఆర్సీ వేతన బకాయిలను ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమైందని తీవ్రంగా మండిపడ్డారు. ఆ బకాయిల కోసం అప్పటి నుంచి ఇప్పటివరకు అనేకసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని తీవ్రంగా దుయ్యబట్టారు. వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల వేతనాల నుండి కట్ చేసిన పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాలలో ఎప్పటికప్పుడు జమ చేయడం లేదని మండిపడ్డారు. అలా జమ చేయకపోవడంతో కార్మికులకు రావలసిన బెనిఫిట్లను పొందలేకపోతున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలను, పనిముట్లను ఇవ్వాలని అన్నారు. కార్మికులకు ప్రతి నెల మొదటి వారంలో వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే తాము ఎప్పుడైనా సమ్మెకు పూనుకుంటామని, దానికి జరిగే పరిణామాలకు మున్సిపాలిటీ, ప్రభుత్వాలదే బాధ్యత అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఇర్షద్, కాజా, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కే సంజీవ్, బి.గంగాధర్, పోషమన్న, మక్కయ్య పార్వతి, అబ్బయ్య, భూమయ్య, జి.శంకర్, సైదమ్మ, పోశెట్టి, మరియమ్మ, జి.రాజు, సందీప్, భీమ్, పోచయ్య, సాయక్క అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఐకేపీ సీఏ ఆత్మహత్య



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన బక్క సాయిలు (45) అనారోగ్యం బాగా లేక మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఐలాపూర్ గ్రామానికి చెందిన బక్క సాయిలు తాడ్వాయి మండల కేంద్రంలో ఇందిరా కాంతి పథం కార్యాలయంలో సిఏగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చికిత్స చేయించుకున్న తగ్గుముఖం పట్టలేదు. మనస్థాపం చెందిన ఆయన శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలోని తన నివాసగంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సవిత ఫిర్యాదు మేరకు లింగంపేట ఎస్ ప్రభాకర్ అక్కడికి చేరుకొని శవాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిరుత పులి దాడిలో మేక మృత్యువాత

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మెంగారం గ్రామానికి చెందిన తంతరి అంజయ్యకు చెందిన మేకపై చిరుత దాడి చేయడంతో మేక అక్కడికక్కడే మృత్యువాత పడింది. వివరాలిలా ఉన్నాయి.. మెంగారం గ్రామానికి చెందిన తంతిరి అంజయ్య రోజువారీగా తన మేకలను మేత కోసం సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. గురువారం సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో మేకల మందపై చిరుత దాడి చేయడంతో మేకలు చెల్లచెదురయ్యాయి. ఓ మేక మృత్యువాతపడింది.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ సీజ్

నవతెలంగాణ-దోమకొండ

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేశామని ఎస్ఐ మురళి శుక్రవారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రాజుకు చెందిన లారీలో డ్రైవర్ శ్రీకాంత్ ఒకే వే బిల్లుతో సరైన ధ్రువ పత్రాలు లేకుండా ఓవర్ లోడుతో అక్రమంగా ఇసుకను తరలించే క్రమంలో లారీని పట్టుకొని సీజ్‌చేసి తహసీల్దార్ సంజయ్ రావు వాల్టా చట్ట ప్రకారం రూ.15000 జరిమానా విధించారు.ఔ

నివాస గృహం దగ్ధం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని జల్దిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గ్రామానికి చెందిన చిలకభ్యాతయ్య నివాస గృహం పాక్షికంగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో పలు విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. రూ.80 వేల వరకు నష్టం వాటిల్లింది.

అవిశ్వాస తీర్మానంపై స్టే ఆర్డర్

నవతెలంగాణ-సదాశినగర్

సదాశివనగర్ వైస్ ఎం.పి.పి గాదారి శ్రీనివాస్‌రెడ్డిపై ఎం.పి.టి.సిలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డికి స్టే ఆర్డర్ కాపీని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు.

వరి, పత్తి, సోయాబీన్ పంట పరిశీలన

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని వెంకటాపుర్, పోతంగాల్ కలాన్, బ్రహ్మణపల్లి గ్రామాలలోని వరి, సోయాబీన్, పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి నరేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు దీక్షిత్‌రెడ్డి, షోయబ్ అహ్మద్, విఘ్నేష్, వెంకటాపుర్ సర్పంచ్ మహేష్, రైతులు అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండొద్దు

- ఆరోగ్య బోధకులు దస్థిరాం

నవతెలంగాణ-బిచ్కుంద

మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని నిల్వ నీటిలో దోమలు తయారై దోమలు కుట్టడం వల్ల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని బాన్సువాడ డివిజన్ ఆరోగ్య బోధకులు దస్థిరాం అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా బిచ్కుంద మండలంలోని పెద్దదడ్గీ గ్రామంలో తిరుగుతూ ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వలను పారబోసి దోమలు తయారు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంటచేనుల్లో పనిచేసే రైతులు కూలీలు నిల్వ ఉన్న నీటిని తాగరాదని కాచి వడపోసిన నీటినే తాగాలని వర్షాలు పడి పాత నీటిలో కొత్తనీరు చేరుతుందని, ఆ నీరు తాగడం వల్ల డయేరియా, కలరా, జాండీస్ తదితర వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆరోగ్య సిబ్బంది రోజా, గంగామని ఉన్నారు.

పశు వైద్య డాక్టర్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ గ్రామానికి చెందిన పశువైద్య డాక్టర్ బండి వార్ విజయ్ సేవలు అభినందనీయమని మేనూర్ సర్పంచ్ విట్టల్ గురూజీ పేర్కొన్నారు. పశువైద్య డాక్టర్ బండివార్ విజయ్ మేనూర్ గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ మందిర నిర్మాణానికి రూ.51వేలు విరాళంగా అందించడం ఇలాంటి సేవలు డాక్టర్ ఎన్నో రకాలుగా అందిస్తూ వస్తున్నారని ప్రతీ కార్యక్రమానికి ఆయనకు అడుగగానే తప్పకుండా సహాయ సహకారాలు అందించడం ఆయన సేవలు అభినందనీయమని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మందాకిని శ్రీనివాస్‌గౌడ్, మండల పరిషత్ కో ఆప్షన్‌మెంబర్ నిజాముద్దీన్, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై.గోవింద్, హనుమాన్, మందిర నిర్మాణం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు రాయితీపై బస్‌పాస్‌లు

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, వికలాంగులకు రూ.3016 నుంచి 4016 రూపాయలకు పెంచుతూ ఆసరా పెన్షన్లు అందించడంతోపాటు వికలాంగులకు బస్సు రవాణా సౌకర్యంలో 50శాతం రాయితీపై పాసులు అందిస్తుందని సర్పంచ్ సురేష్ పేర్కొన్నారు. మద్నూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సురేష్ అధ్యక్షతన బాన్సువాడ ఆర్టీసీ అధికారులు దివ్యాంగులకు 50శాతం రాయితీపై బస్ పాసులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ బస్ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు ఉపసర్పంచ్ విట్టల్, ఎంపీటీసీలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రెంజల్

వికలాంగులకు పింఛన్ పెంచినందుకు గానూ మండలంలోని బాగేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాముల సాయిలు ఆధ్వర్యంలో వికలాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, అబ్బయ్య, నరేష్, విట్టల్, కారోబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని గండిగుట్ట గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ ముళ్ళపూడి శ్రీదేవి కృష్ణారావు, ఉప సర్పంచ్ జగదీష్ భూమిపూజ నిర్వహించారు. ఎస్ఆర్ఈజీఎస్ నుంచి 20 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రెంజల్ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, కళ్యాపూర్ మాజీ సర్పంచ్ మైని మోహన్, ఎంపీడీవో శంకర్, ఎంపిఓ గౌసుద్దీన్, పిఆర్ఏఈ వినయ్ కుమార్, స్థానిక నాయకులు దత్తు కిష్టయ్య, వెంకటేశ్వరరావు, నరసింహారెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి గౌతమి, అంగన్వాడీ ఆశలు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి భూమిపూజ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శివాజీ విగ్రహ దిమ్మెకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శివసేన పార్టీ నాయకులు గోపి కిషన్ శుక్రవారం భూమి పూజ చేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే షకీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శివసేన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సోయ పంట క్షేత్రస్థాయి సందర్శన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామంలోని సోయపంటను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్టు వ్యవసాయ విస్తీర్ణ అధికారి గోపికృష్ణ పేర్కొన్నారు. కందకుర్తి గ్రామానికి చెందిన దేవో ళ్ల శ్రీనివాస్ పంటను పరిశీలించగా తెల్ల దోమ సోకిందని దీని నివారణకు ఏసిటామా ప్రిడ్, బై పెంత్రిన్, మందులను పిచికారీ చేయాలని సూచించారు.

రాష్ట్ర మత్స్య సహకార సంఘం వైస్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తెలంగాణ రాష్ట్ర నూతన మత్స్య సహకార సంఘం వైస్ చైర్మెన్‌గా దివిటీ మల్లయ్యను ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు శ్రీ దొబ్బల గంగాధర్, జిల్లా డైరెక్టర్లు వారిని శుక్రవారం హైదరాబాద్‌లో కలుసుకుని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దివిటీ మల్లయ్యను ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ దొబ్బల గంగాధర్, జిల్లా డైరెక్టర్లు గుల సాయిలు, ఎర్ర సాయిలు మైషాబోయ్, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు అక్కంగారి రమేష్, బోర్లమ్ రమేష్, అంకోల్ పి.సాయిలు, లక్ష్మన్ మైషాబోయి, బరంగెడ్డి సర్పంచ్ రమేష్, పోశెట్టి, దొబ్బల రాములు, తడ్కోల్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పీఎఫ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ కట్టుకోవడానికి ఇండ్ల పట్టాలు అందజేసినట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలుపటేల్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పీఎఫ్ కల్గి ఉన్న వారితో సమావేశం నిర్వహించారు. ప్లాట్లకు లాటరీ పద్ధతిన నెంబర్లు కేటాయించి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో చైర్మెన్ శివానంద్, మాజీ మార్కెట్ చైర్మెన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, మండలాధ్యక్షులు మాదారావ్ దేశాయి, బొల్లి గంగాధర్, విఠుపటేల్, పండరి, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడగించాలి

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ డిమాండ్

నవతెలంగాణ-బోధన్ టౌన్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవటానికి గడువును పెంచాలని, ఇంటి నిర్మాణానికి ఇచ్చేటటువంటి 3 లక్షల రూపాయలను 5 లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలని, అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గృహలక్ష్మి పథకం కోసం అప్లికేషన్ ఫారాలను అందజేసిన సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ.. ఇండ్లులేని నిరుపేదలు వారి సొంత స్థలాలలో ఇంటి నిర్మాణాన్ని చేపడితే గృహలక్ష్మి పథకం పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు మంజూరు చేస్తామని, అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని దానికి కేవలం మూడు రోజులు గడువు మాత్రమే ఇచ్చారని తెలిపారు. కావున దరఖాస్తు చేసుకోవటానికి గడువును పెంచాలని, ఇంటి నిర్మాణానికి ఇస్తామని చెబుతున్న 3 లక్షల రూపాయలను ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలని, ఇల్లు నిర్మాణం చేసుకునే అర్హులందరికీ ఈ స్కీంను వర్తింప చేయాలని బి.మల్లేష్ డిమాండ్ చేశారు.

గతంలో దళిత బంధు, బీసీ బంధు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చిన మాదిరి కాకుండా అర్హులైన వారందరికీ ఇవ్వాలని, లేనియెడల ప్రజాపంథా పార్టీ ప్రజల తరుపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటి, రాము, నవీన్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

బాన్సువాడలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్ నేత కాసుల బాల్ రాజ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్ (బాన్సువాడ)

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ పట్టణంలోని మార్కెట్, జండా గల్లీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాసుల బాలరాజ్ శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ బాన్సువాడ నియోజక వర్గంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గెలవడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవాలని, వారికి నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. నాయకులకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారన్న మచ్చను తొలగించేందుకు కష్టపడి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే కాంగ్రెస్ అనే గుర్తింపు తీసుకొచ్చేలా చూడాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కలెక్, మంత్రి గణేష్, గొల్లవెంకన్న యాదవ్, షోహెబ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న బాలరాజ్

దళితుల అభ్యున్నతే.. అన్నభావు సాటేకు నివాళి

నవతెలంగాణ-బోధన్

మండలంలోని కొప్పర్గా గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో లోక్ శాహిర్ అన్న భావు సాటే 104వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయుడు అన్న భావు సాటే అని అన్నారు. సమాజ చైతన్యానికి ఆయన అద్భుతమైన రచనలు చేయడంతో ఆయనను ప్రజలు లోక్ షాహీర్‌గా పిలుస్తారని అన్నారు. తన రచనల ద్వారా అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. ఆయన రచనలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషికి మహారాష్ట్ర ప్రభుత్వం పకీరా అనే రచనకు అవార్డు అందజేసిందని తెలిపారు. ఎన్నో నాటికల ద్వారా తమాషా అనే వేదికను ఏర్పాటు చేసుకొని ప్రతి పల్లెలో తన రచనల ద్వారా పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసిన గొప్ప కళాకారుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండారి గంగాధర్, సర్పంచ్ ఖలీల్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి లసంగారి భూమయ్య, బీఆర్ఎస్ రాములు, ఎమ్మార్పీఎస్ సంఘం సభ్యులు నాగనాథ్, విజయ్, రవి, సంజీవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దల్లా సురేష్

సీపీజీఈటీలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సదాశివనగర్


తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డికి చెందిన విద్యార్థినిలు ఇటీవల విడుదలైన సీపీజీఈటీ ఫలితాలలో ఉత్తమమైన ప్రతిభ కనపరిచారు. 100లోపు ముగ్గురు విద్యార్థినులు ర్యాంక్‌లు సాధించారు. అందులో పి.మహేశ్వరి, ఎంఎస్సీ జువాలజీ విభాగంలో 72వ ర్యాంక్, ఫిజిక్స్ విభాగంలో ఎం.భువనేశ్వరి 77వ ర్యాంక్, ఎస్.పల్లవి, 95వ ర్యాంక్ సాధించారు. 100 నుంచి 200ల మధ్యన నలుగురు విద్యార్థినిలు ర్యాంక్‌లు సాధించారు. కె.సంధ్యారాణి తెలుగులో 105వ ర్యాంక్, జి.అక్షయ ఫిజిక్స్‌లో 164వ ర్యాంక్, ఎస్.చందన బోటనీలో 180వ ర్యాంక్, ఏ మనీషా జువాలజీలో 188వ ర్యాంక్ సాధించారు. అలాగే 200 నుంచి 300ల మధ్యన ఏడుగురు విద్యార్థినులు ర్యాంక్‌లు సాధించారు.

ఎస్.సౌజన్య కెమిస్ట్రీలో 208వ ర్యాంక్, జువాలజీలో డి.ప్రవళిక 238వ ర్యాంక్, ఎస్.శ్వేత 281వ ర్యాంక్, బోటనీలో టి.అంకిత 241వ ర్యాంక్, కంప్యూటర్ సైన్స్‌లో ఆర్.సుజిత 247వ ర్యాంక్, స్టాటిస్టిక్స్‌లో వి.అంకిత 263వ ర్యాంక్, తెలుగులో కే.వైష్ణవి 272వ ర్యాంక్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.మాణిక్య రేఖ, సీజీసీ కో ఆర్డినేటర్ ఎస్.రాధికతో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులను శుక్రవారం అభినందించారు.

జిల్లా అభివృద్ధికి ఎంపీ అరవింద్ కృషి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట గాంధీ చౌరస్తాలో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై కేక్ కట్ చేశారు. అలాగే సాటాపూర్ గేట్‌లో, ఎడపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా అభివృద్ధికి అనేక కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కేంద్రం నుంచి నిధులను తెప్పించి రైల్వే శాఖ పునరుద్ధరణకు ఆయన చేస్తున్న కృషి చాలా గొప్పదన్నారు. కార్యక్రమంలో జానకంపేట్ సర్పంచ్ సాయిలు, పోచారం గ్రామ సర్పంచ్, బీజేపీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు సంగారెడ్డి, సదా సంజీవ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంపీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నవీపేట్

పార్లమెంట్ సభ్యులు ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి దర్యాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు జన్నేపల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎంపీ అరవింద్ నిరంతరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని జన్మదినం సందర్భంగా 50 లక్షలతో సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాదా ప్రధాన కార్యదర్శులు ఆనంద్, రాజేందర్ గౌడ్, బీజేవైఎం నాయకులు పిల్లి శ్రీకాంత్, రాజశేఖర్, రాము, శ్రీనివాస్ గౌడ్, గుర్రపు రవి, గణేష్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించట్లే

నవతెలంగాణ-కంఠేశ్వర్

బహుజన సమాజ్ పార్టీ అర్బన్ నియోజక వర్గంలో డివిజన్ నెంబర్ 39 లోని అంబేద్కర్ నగర్, ఓల్డ్ యెన్ జి ఓ కాలనీ లో గడప గడపకు బహుజన సమాజ్ పార్టీ ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పి కార్యక్రమం ఏడో రోజున శుక్రవారంం కొనసాగింది. జనాభాలో 85శాతం ఉన్న బహుజనులకు రాజకీయ ప్రాతినిధ్యం భాగస్వామ్యం కల్పించడం లేదని వాపోయారు. ఇండ్లు లేక ఉద్యోగాలు లేక పెన్షన్స్ లేక రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షం పడితే వర్షపు నీరంతా ఇంట్లోకి వస్తూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమం నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గ ఇంచార్జి నీరడి లక్ష్మణ్ నాయకత్వంలో జరిగింది. కార్యక్రమంలో ముస్లిం కన్వీనర్ జాఫర్, వినాయత్, ఉపాధ్యక్షుడు షకీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఓ.శ్యామ్, ఆర్గనైజర్ సెక్రటరీ మల్లేష్, మహిళా కన్వీనర్ వి. శృతి పాల్గొన్నారు.

ఏఎన్ఎంల నోటిఫికేషన్ రద్దు చేయాలి

- రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి
- ప్రభుత్వం పంతాలకు పోవొద్దు
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమ్మెలో కూర్చున్న ఏఎన్ఎంలు

ఏఎన్ఎంలో నోటిఫికేషన్ రద్దు చేయాలని, ప్రభుత్వం పట్టింపులకు పోవద్దని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాకేంద్రంలో ధర్నా చౌక్ వద్ద ఏఎన్ఎంలు సి ఐ టి యు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం అందర్నీ డైరెక్ట్ గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా కాంట్రాక్టు పద్ధతిలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారని అన్నారు. గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నది ప్రశ్నించారు. కాంట్రాక్టు ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధృతంగా సాగుతుందని అన్నారు. ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గంగా జమున , కవిత, సరోజా సావిత్రి, రాణి తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసిన మల్కాపూర్ తండావాసులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో టిఎస్ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను మల్కాపూర్ తండా గ్రామం మందిరం కమిటీ సభ్యులు గ్రామ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్, మందిరం కమిటీ చైర్మన్ మున్ని నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ ప్రకాష్ నాయక్ , ఉప సర్పంచ్ మొతి, గంగ అగ్రో రైస్ మిల్ యజమాని రావుజి నాయక్ ,మాజీ చైర్మన్ కిషన్, తదితరులు పాల్గొన్నారు

వికలాంగులకు పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆసరా వికలాంగుల పింఛన్లు 4016 రూపాయలు ఆర్డర్ కాపీలను టిఎస్ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం పంపిణి చేశారు.

మల్కాపూర్ తండా గ్రామానికి చెందిన ధారావత్ పిరు బాయి, గుండారం గ్రామానికి చెందిన భాస్కర్ కి ప్రొసీడింగ్ కాపీని డిచ్‌పల్లి ఎస్ బి ఐ ట్రైనింగ్ సెంటర్‌లో అందజేశారు.కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటిసి జిల్లా యువ నాయకులు బాజిరెడ్డి జగన్మోహన్, ఎంపీపీ బానోత్ అనుషా ప్రేమ్ నాయక్, ఎంపీడీవో మల్లేష్, ఐకెపి మహేష్, సర్పంచ్ ప్రకాష్ ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ముదిరాజులకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-సిరికొండ


మాట్లాడుతున్న శ్రీనివాస్

బీఆర్ఎస్ పార్టీ బిసి సామాజిక వర్గంలో అసెంబ్లీ స్థానాలు 60 నుండి 70 కేటాయించాల్సి ఉండగా, ముదిరాజ్ కులస్తుల దామాషా ప్రకారం 20 సీట్లు ఇవ్వాలని, పార్లమెంట్ 3 స్థానాలు ఇవ్వాలని, కానీ ముదిరాజ్ లకు అన్యాయం చేస్తున్నారని ముదిరాజుల మండల అధ్యక్షులు కుందేళ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో సుమారుగా 50 లక్షల మంది ముదిరాజులు ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో అందులో ఒక్క ఎమ్మెల్యే సీటు ముదిరాజుల కు ఇవ్వకపోవడం అవమానకరమని తెలిపారు. ముదిరాజులను చిన్నచూపు చూడటం సిగ్గుచేటని, వచ్చే ఎన్నికలలో ముదిరాజుల సత్తా చూపుతామని, ఏ పార్టీ తమ కులస్తులకు అధిక సీట్లు ఇస్తారో వారికే మద్దతు ఇస్తామని ఖరాకండిగా చెప్పారు. కార్యక్రమంలో పిట్ల నర్సింగ్, ఒడ్డెమ్ భాస్కర్, ప్రశాంత్, తౌవిటి వినోద్, నిమ్మల భాస్కర్, అశోక్, రాకేష్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఏటీఎం సేవలు

నవతెలంగాణ-మోర్తాడ్


ఏటీఎంను ప్రారంభించిన నాయకులు

సహకార బ్యాంకు పరిధిలోని ఖాతాదారులకు మరింత సేవలు అందివ్వడానికి నూతనంగా ఏటీఎం సేవలను సైతం ప్రారంభిస్తున్నట్లు ఎన్ డి సి సి బి డైరెక్టర్ నాగంపేట రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎన్ డి సి సి బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏటీఎం సేవలను శుక్రవారం ప్రారంభించారు. ఖాతాదారుల సేవల కోసం బ్యాంక్ వారు అడిగిన ఎటిఎం సేవలను మంజూరు చేసిన ఎన్ డి సి సి బి చైర్మన్, వైస్ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఖాతాదారులు ఏటీఎం సేవలను సైతం వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, మేనేజర్ జగదీష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్

నవతెలంగాణ కమ్మర్‌పల్లి


పింఛన్ పత్రాలు అందజేస్తున్న రేగుంట దేవేందర్

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం తెల ంగాణ మాత్రమే నని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. శుక్రవారం మండ లంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సక్కరం అశోక్ తో కలిసి పెన్షన్ పెంపు పత్రాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు రూ.3వేల నుండి రూ. 4వేలకు పింఛన్ పెంచారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి విక్రం, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లుక్క గంగాధర్, హైమద్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడా దేవేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బైకాని మహేష్, నాయకులు పాల్గొన్నారు.

35 సెల్‌ఫోన్లు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అందజేసినట్టు నిజామాబాద్ అదనపు డిప్యూటీ కమిషనర్ లా అండ్ ఆర్డర్ జయరామ్ వెల్లడించారు.ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టున్న 6 లక్షలు విలువ చేసే 35 ఫోన్లను సంబదిత భాదితులకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ మీటింగ్ హాల్ లో శుక్రవారం అందజేశారు. ఒకటవ పోలీస్టేషన్ ఎస్ఐ విజయ్ బాబుకు తోటి సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

బీఎల్‌ఓలకు కిట్లు అందజేత

నవతెలంగాణ-సిరికొండ

బీఎల్‌లకు కిట్లు, ఫారం 6,7,8 లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బూత్ లెవల్ ఆఫీసర్ లకు తహసీల్దార్ రవీందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలలో యువత ఓటు నమోదు, మార్పులు, చేర్పులు, ఓటరు లిస్ట్ సరిచేయు అంశాలపై వివరించారు. ఉపతహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ గంగరాజం, కరొబార్ లక్ష్మీ నారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోతవిధించిన మున్సిపల్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలి

- మేయర్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్


మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులుఅ

కోత విధించిన మున్సిపల్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలని మున్సిపల్ డ్రైవర్ యూనియన్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య డ్రైవర్ల వేతనాల్లో కోత విధించడాన్ని, రికవరీ చేసిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ చంద్రశేఖర్‌కు మేయర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మేడే కానుకగా పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయలు వేతనాన్ని పెంచగా రెండు నెలలుగా మున్సిపల్ డ్రైవర్లకు చెల్లించి, మళ్లీ ఆ వేతనాలను రికవరీ చేయడం నిజామాబాద్ మున్సిపల్ పాలకవర్గ చరిత్రలో ఎప్పుడు జరగలేదని, మున్సిపల్ అధికారులు కొత్త ఆనవాయితీకి తెరతీసారని విమర్శించారు, రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో చెల్లిస్తున్నట్టుగానే పారిశుద్ధ్య డ్రైవర్లకు కూడా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నగర మేయర్ నీతు కిరణ్ చంద్రశేఖర్ స్పందిస్తూ ప్రభుత్వపరంగా కార్మికులకు అందాల్సిన వేతనాలను తప్పకుండా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కే భూపతి, నాయకులు సర్వేశ్, చిరంజీవి, మహేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

టెట్‌లో అర్హత పొందిన వారితోనే డీఎస్సీ నిర్వహించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన టెట్ పరీక్షలలో అర్హత పొందిన వారితో వెంటనే డిఎస్సి నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని, కానీ ప్రభుత్వం కేవలం 6612 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని నిన్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారని అన్నారు. వచ్చే నెల జరగనున్న టెట్ పరీక్షలు ఫలితాలు వెలువడిన తర్వాత డీఎస్సీ నిర్వహిస్తామని తెలిపారని చెప్పారు. టెట్ నిర్వహించిన తర్వాత మూడు నెలల వరకు డీఎస్సీ నిర్వహించడం సాధ్యం కాదని గతంలో ఎన్నోసార్లు టెట్ నిర్వహించి డీఎస్సీ వేయకపోవడం వల్ల టెట్లో అర్హత పొందిన వారంతా డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. గతంలో టెట్లో అర్హులైన వారందరికీ వెంటనే డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. పది సంవత్సరాల కాలంలో 2017లో డీఎస్సీ ద్వారా నామమాత్రపు ఉపాధ్యయ పోస్టులు మాత్రమే భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. పదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపోను ఉపాధ్యాయులు లేక నష్టపోతున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం, అంజలి, ఆనంద్ పాల్గొన్నారు.

విద్యారంగ హామీలు విస్మరించిన కేసీఆర్‌ను ఇంటికి పంపాలి

- ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, విద్యారంగ సమస్యలను పరిష్కరింకాకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం అన్నారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ డిచ్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం మండల ఉపాధ్యక్షులు క్రాంతి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న కాకతీయ యూనివర్సిటీని సీఎం కేసిఆర్ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవని అన్నారు. కేసీఆర్‌కు కేయూ లో వచ్చి ఓట్లు అడిగే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన వాపోయారు. మూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న 5,350 కోట్ల రూపాయల ఉపకార వేతనాలను విడుదల చేయడంలేదన్నారు. అద్దె భవనాలు శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలన్నారు. 10 ఏళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులు ఒక్కసారి హాస్టళ్లను సందర్శించిన పాపాన పోలేదని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ భూములను ప్రజాప్రతినిధులు కబ్జా పెట్టి ఖతం చేస్తుంటే మళ్లీ వారికి ఈ ఎన్నికలలో టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దినెష్, నిజామాబాద్ జిల్లా నాయకుడు నవీన్, కృష్ణ, డిచ్‌పల్లి మండల నాయకులు రాహుల్ ,క్రాంతి ,రాకేష్, సిద్దార్థ ,అరవింద్ ,శరణ్య, రక్షిత, కీర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

- మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్


మాట్లాడుతున్న భూపతిరెడ్డి

తెలంగాణ వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్నా అసలు గ్రామాల అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కులాస్‌పూర్, కంజర్ గ్రామాల్లో గడపగడపకి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పర్యటించి మాట్లాడారు. కులాస్పూర్ గ్రామాన్ని చూస్తే ఎక్కడ కూడా అభివృద్ధికి నోచుకోలేదని, ఎస్సీ కాలనీలో అసలు అభివృద్ధి జరగలేదని అన్నారు. డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థ దారుణంగా ఉందని తెలిపారు. నిజామబాద్ జిల్లాకు కూత వేట దూరంలో ఉన్న కూడా ఏ ఒక్క గ్రామం కూడా కరెక్ట్ గా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని అన్నారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నమంలో కులాస్పూర్ గ్రామానికి దాదాపు 20 లక్షల రూపాయలు కేటాయించి అంగన్వాడి కేంద్రాలకు మంజూరు చేయించానని, గ్రామాన్ని దత్తత తీసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులాస్పూర్తిని మళ్లీ దత్తత తీసుకొని నిరుపేదలందరికీ ఇల్లు కట్టించి, సిసి రోడ్ల నిర్మాణం కాని డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు కానీ ఎమ్మెల్యేకి ఐదు ఇల్లులు ఉన్నాయని విమర్శించారు. దళిత బంధు పథకంలో డబ్బులు తీసుకున్న ఎమ్మెల్యేలకే మళ్లీ తిరిగి టికెట్లు ఇచ్చారని ఇంత దౌర్భాగ్యం ఏ పార్టీలో లేదని ఆయన తెలిపారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన వెంటనే తొల సంతకం రెండు లక్షల రుణమాఫీ పైన పెడతామని, ఇది సోనియా ఇచ్చిన మాట అని తెలిపారు. ఆయనతో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగా రెడ్డి, సూర్య రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు సాయి రెడ్డి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సామాజిక సమానత్వసాధకుడు బీపీ మండల్ జయంతి ఉత్సవాలు శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ సుమారు రెండేళ్లు బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు అధ్యయనం చేసి, బిసిల అభివృద్ధికి 40 అంశాలతో కూడిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశారన్నారు. అప్పుడున్న ప్రధాన మంత్రి విపి సింగ్ ఈ రిజర్వేషన్ ను అమలు చేస్తామని ప్రకటించిన తర్వాత కొన్ని రాజకీయ పక్షాలు కుట్రపూరితంగా ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాయన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని ప్రభుత్వాలు ప్రతిపాదనలు పంపిస్తే 50శాతం దాటకూడదని చెప్పేసి నిబంధన పెట్టి రిజర్వేషన్లు పెంచకూడదని చెప్పి ప్రభుత్వానికి సూచించిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ మండల్ చేసిన సిపార్సులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేష్, నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి సాయి అనిల్, నంద, సాయి ,పవన్, రాజు, నిఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయకుంటే కేసీఆర్‌ని ఇంటికి పంపుతాం : రెండో ఏఎన్ఎంలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రెగ్యులర్ చేయకుంటే కేసీఆర్‌ని ఇంటికి పంపుతామని రెండవ ఏఎన్ఎంలు అన్నారు. పదవరోజు సమ్మెలో భాగంగా శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వరలక్ష్మి వ్రతం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై .ఓ మయ్య మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే రెండుసార్లుచర్చలకు పిలిచిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. కేసీఆర్ కు లక్ష్మీదేవి జ్ఞానోదయం కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల పట్ల మేలుకొలుపు రావాలని వేడుకుంటూ పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. హనుమన్లు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాగ్యమ్మ, సంధ్యారాణి మంజుల, రాణి ,మహేశ్వరి, కళావతి, వసంత, సుజాత, భాగ్యలక్ష్మి, వసంత, జమున, స్వరూప, విజయలక్ష్మి, శ్యామల, రామ, కళావతి, శోభారాణి, శశికళ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కుల అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను శుక్రవారం అందజేశారు. ఏశాల లక్ష్మికి రూ. 39వేలు, మారుపాక సురేష్‌కు రూ. 25వేల 5వందల ఆర్థిక సహాయం చెక్కులను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మారు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు ఏశాల నరసయ్య, సింగల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లుక్క గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలీ శంఖారావం పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ముప్కాల్

సెప్టెంబర్ 3న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంలోని సరూర్ నగర్ లో జరిగే 'పద్మశాలీ శంఖారావం' కార్యక్రమంలో మండలం నుంచి అధిక సంఖ్యలో పద్మశాలీ కులస్తులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పద్మశాలి కులస్తులు 'పద్మశాలీ శంఖారావం' పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చిల్క గోపాల్, సంఘ సభ్యులు అరుణ్, రఘువీర్, రవీందర్, భోగ వెంకటరమణ, శ్రీమాన్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


విద్యార్థిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ సీపీజెట్ ద్వారా విద్యార్థి ఉత్తమ ర్యాంకు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఫిజిక్స్ విభాగం తరపున శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. గిరిరాజ ప్రభుత్వ కళాశాలలో ర్యాంకులు సాధించినవారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని అన్నారు. ఫిజిక్స్ లో విద్యార్థి శ్వేతా 36వ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి రాజ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ భరత్వారజ్, కుమార స్వామి అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ వజీర, విజయ, పద్మ, శ్యామ్ కుమార్, విద్యార్థి నాయకులు డాక్టర్ కర్క గణేష్, సలీం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ సహకార సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్‌గా దిటి మల్లయ్య ప్రమాణ స్వీకారం


మల్లయ్యను సన్మానిస్తున్న సోన్‌పేట్ నారాయణ, తదితరులు

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ సహకార సంఘాల సమాఖ్య వైస్ ఛైర్మన్ గా దిటి మల్లయ్య (గంగాపుత్ర) హైదరాబాద్ లోని ఫిషరీష్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో బాల్కొండ ఉమ్మడి మండలం నుంచి అధిక సంఖ్యలో గంగపుత్రులు వెళ్లారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సోన్ పేట్ నారాయణ దిటి మల్లయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సోన్ పేట్ నారాయణ, తోపారం గంగాధర్, తోపారం అంజి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ


చెక్కులు అందజేస్తున్న బద్దం ప్రవీణ్‌రెడ్డి

మం డల పరిధి లోని బాల్కొండ, కిసాన్ నగర్, వన్నెల్ (బి), చిట్టాపూర్, బోదేపల్లి, నాగపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి అందజేశారు. ప్రవీణ్ రెడ్డి, లింగాగౌడ్ మాట్లాడుతూ మొత్తం రూ 7,24,500 చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, సర్పంచ్లు నోముల రవి, చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్, ఎంపీటీసీ అనుగుల రాం రాజ్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ, ఉప సర్పంచ్లు షేక్ వాహబ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్, మాజీ ఎంపీపీ సిహెచ్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు, వికలాంగులకు రాయితీ బసుపాస్‌ల అందజేత

నవతెలంగాణ-బోధన్
బోధన్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ శంకర్ వృద్ధులకు, వికలాంగులకు ఆర్టీసీ వారు 50శాతం రాయితీపై అందిస్తున్నందున ఉచిత బస్ పాసులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు 50 శాతం రాయితీపై ఉచితంగా బస్ పాసులను అందిస్తున్నందున వృద్ధులు, వికలాంగులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ రాజిరెడ్డి, గ్రామ ఆర్టీసీ అధికారి గంగయ్య, బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మేడి రవి, సొసైటీ డైరెక్టర్ పోతారెడ్డి, వికలాంగులు బాబాబోయి, కారడి తిరుపతి, బైరాగి మనోజ్, ఎర్ర విఠల్ రెడ్డి, సిరికొండ లక్ష్మీ, మేర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు బసుపాస్ అందజేస్తున్న సర్పంచ్

పోడు రైతులకు క్రాప్‌లోన్ ఇవ్వాలి

నవతెలంగాణ-వర్ని(చందూర్)
మండలంలోని పోడు రైతులకు పంట సాగు కోసం బ్యాంక్ నుంచి క్రాప్‌లోన్ ఇచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు చందూర్ జడ్పీటీసీ, జడ్పీ ఫోరమ్ లీడర్ అంబర్ సింగ్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు రైతులకు పట్టాలు ఉన్న పంటకు రుణం లేదని అన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ దశ గౌడ్ తదితరులున్నారు.

ఆశాలకు 18వేలు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి


నినాదాలు చేస్తున్న ఆశాలు

నవతెలంగాణ-వర్ని
ఆశా కార్యకర్తలకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వర్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ధర్నా నిర్వహించారు.

హోంగార్డును సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు గోరికి జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక సర్పంచ్ తిర్మల్‌రెడ్డి మిఠాయిలు తినిపించి శాలువాతో సన్మానించి నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు గోరి దొంగతనాల కేసులను తొందరగా చేధిస్తున్న సందర్భంగా జిల్లా అధికారులతో ప్రశంస పత్రాలు అందుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కొనారెడ్డి,సర్పంచ్ తిర్మల్ రెడ్డి, మహమ్మద్, లాయక్ పాల్గొన్నారు.

అల్బమ్ విడుదల


అల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న

నవతెలంగాణ-జుక్కల్
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చారిత్రాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్, కొత్త సచివాలయంతో పాటు ఇతర పనులను వివరిస్తూ పొందుపర్చిన అల్బమ్‌ను మండలంలోని ప్రతి జీపీకి పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో నరేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులకు అందజేశారు. కార్యక్రమంలో యంపివో యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బొంపెలి రాములు, సర్పంచులు రమేష్ దేశాయి, యాదు, దేవిదాస్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, చండేగాం వెంకట్రావ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● విద్యార్థిజన సమితి


మాట్లాడుతున్న తులసీరామ్

నవతెలంగాణ- నవీపేట్
పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు తులసీరామ్ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ కళాశాలలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 5500 కోట్ల స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 16 లక్షల బడుగు, బలహీన విద్యార్థులు వీటిపై ఆధారపడి ఉన్నారని వారి భవిష్యత్తుతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మున్న నవీన్, రాజేష్, లక్ష్మీ, లత, సునీత, సుమలత తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ మైనార్టీ మండలాధ్యక్షులుగా శంషుద్దీన్


నియామకపత్రం అందుకుంటున్న శంషుద్దీన్

నవతెలంగాణ-వర్ని
నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ జలాల్‌పూర్ గ్రామానికి చెందిన శంషుద్దీన్‌ను వర్ని మైనారిటీ సెల్ మండల అధ్యక్షులుగా నియమించారు. నియామకపత్రాన్ని శంషుద్దీన్‌కు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శంషుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు నియామకానికి సహకరించిన బాన్సువాడ నియోజకవర్గ నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-నసురుల్లాబాద్
గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని దుర్కి ఎంపీటీసీ డాక్టర్ నారాయణ తెలిపారు. దుర్కి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశువులకు పోగులు (పశువుల ఆధార్ కార్డు) లేని వాటికి పోగులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల శ్రీనివాస్, పశు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు


షకీల్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఎడపల్లి
మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే ఎమ్‌డీ షకీల్ అమీర్‌ను శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం కేసీఆర్ బోధన్ ఎమ్మెల్యేకు అసెంబ్లీ టికెట్ ప్రకటించడం పట్ల ఎడపల్లి ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ పూలబొకేను అందించారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గంగాప్రసాద్, బట్టు హనుమన్లు, విజయ్ కుమార్, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఏఆర్ క్యాంప్ మాజీ ఎంపీటీసీ నాయని బలరాం, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు ఆత్మెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించేది ఎప్పుడు?

● పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీలో స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నియమించిన స్పోర్ట్స్ డైరెక్టర్ కు సమస్యలు విన్నవించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో గ్రౌండ్‌లో ట్రాక్ ఏర్పాటు చేయాలని , అన్ని రకాల క్రీడలకు సంబంధించిన పరికరాలు తెప్పించాలని అన్నారు. రాష్ట్ర, దేశస్థాయి క్రీడలకు యూనివర్సిటీ నుంచి సొంత ఖర్చులతో క్రీడాకారులను పంపించాలని, స్పోర్ట్స్ కు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రవీందర్ ,శివ సాయి, అక్షయ్, ఆకాష్,మోహిత్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో వరలక్ష్మీ వ్రతం

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని పోసానిపేటలో, జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో శుక్రవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గిరెడ్డి రాజిరెడ్డి, పక్కి శ్రీనివాస్, రంజిత్ మోహన్, భగత్ సింగ్, బలగం వెంకట్ రాములు, నారెడ్డి మహిపాల్‌రెడ్డి, బండి పోచయ్య, గిరెడ్డి కృష్ణారెడ్డి, గిరెడ్డి వెంకట్‌రెడ్డి, తంకరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్‌లో నూతన పెన్షన్లు పంపిణీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)
మండల కేంద్రంలోని సర్పంచ్ కర్లం సాయరెడ్డి చేతుల మీదుగా వితంతు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయరెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో ఇది వరకు పెన్షన్లు తీసుకుంటున్న వితంతువులకు పెన్షన్లు మంజూరు అయిన వారికి పంపిణీ చేసినట్టు వివరించారు. అలాగే వికలాంగులకు సీఎం కేసీఆర్ పెంచిన పెన్షన్లను 4016 రూపాయలను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, పంచాయితీ కార్యదర్శి సాయిలు, వార్డు సభ్యులు కొత్తొల సతీష్‌రెడ్డి, మోత్ర పోశెట్టి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓ డ్యూటీనీ రద్దు చేయండి

● అంగన్‌వాడీ టీచర్ల వినతి


వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
బీఎల్ఓ డ్యూటీని రద్దు చేయాలని మండలంలోని అంగన్వాడీ టీచర్లు స్థానిక తహశీల్దార్‌కు ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బందికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పని భారం ఎక్కువగా ఉందని ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్లు 14 రిజిస్టార్లు రాస్తున్నారని, మళ్ళీ ఎలక్షన్లో బీఎల్ఓగా విధులు అప్పచెప్పటం సిబ్బందికి భారం అవుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజమని, దేవకారణ, పద్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ కేంద్రాలుగా మార్చినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-సిరికొండ
అనేక సంవత్సరాలుగా మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి తమ కల నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిరికొండ మండల అంగన్వాడి ల యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, బోయిన్‌పల్లి వినోద్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

నవతెలంగాణ-బోధన్
మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ శుక్రవారం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ చెక్కు జారీ చేయడంతో దానిని డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలోని కులమతాలకతీతంగా ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ కుల సంఘాలకు సంబంధిత ఆలయాలకు, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ఆదుకుంటున్నారని అన్నారు. ఎరాజ్‌పల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తుల తరపున ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.